RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: దూసరి రవీందర్ గౌడ్ | శుక్రవారం 8 నవంబర్ 2024 | సంపుటి : 12 | సంచిక : 292 | పేజీలు : 8 | వెల : 4/-



కోహ్లీకి బిగ్ షాకిచ్చిన ఐసీసీ 5

## కుటుంబ సర్వేను విజయవంతం చేయండి

చిత్తశుద్ధితో కృషి చేయాలని అధికారులకు సిఎస్ ఆదేశం



## నేడు సీఎం రేవంత్ పాదయాత్ర

- యాదాద్రి గుట్టలో ప్రత్యేక పూజలు
- వైటీడీఏ అధికారులతో సీఎం సమీక్ష
- మూసీ పరీవాహక రైతులతో సమావేశం

..2లో



## మల్లారెడ్డికి ఈడీ నోటీసులు



03

## 11 నెలల్లోనే ప్రభుత్వంపై వ్యతిరేకత



- పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా పరిస్థితి
- ధాన్యం కొనే దిక్కులేక రైతుల అవస్థలు
- దళారుతలో కుమ్మక్కయిన మిల్లర్లు
- సంస్థాగతంగా బిజెపి బలోపేతం చేయాలి
- ప్రజల సమస్యలపై ఎక్కడిక్కడ పోరాటాలు
- పార్టీ కార్యశాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

02



# ఆటమ్‌బాంబు పేలబోతోంది

- భుజాలు తడుముకుంటున్న కేటీఆర్
- అరాచకాలు బయటపడుతుంటే భయం పట్టుకుంది
- చట్టం తనపని తాను చేసుకు పోతుంది
- మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు

**వరంగల్/మహబూబాబాద్, నవంబర్ 7 :** 'గుమ్మడి కాయల దొంగ అంటే.. భుజాలు ఎందుకు తడుముకుంటున్నవ్ కేటీఆర్..? 'అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్.. నువ్వు చేసిన తప్పేంటో నీకు తెలుసు.. పడబోయే శిక్ష ఏంటో నీకు తెలుసు' అని అన్నారు. 11 నెలలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. గురువారం తొర్రూర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడుతూ.. 'తల తాకట్టు పెట్టయిన డిసెంబర్ లోపు 13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని అన్నారు. 'రుణమాఫీ అయ్యాక నీ తల ఏ టైర్ కింద పెడతావో ఆలోచించుకో' అని అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరే సమయంలో కేసీఆర్‌ను తండ్రిలా భావించి కాళ్లు మొక్కానని అన్నారు. కానీ తడిగుడ్డతో గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నాలుగు గోడల మధ్య కాళ్లు పట్టుకొనే అవసరం లేదని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 'పొంగులేటి హోం మంత్రా..? అలా ఎందుకు మాట్లాడుతున్నారు' అని అంటున్నారని అన్నారు.

త్వరలో ఆటమ్‌బాంబు పేలుతుందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గురువారం వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఆయన మాట్లాడుతూ.. "తప్పు చేసిన వాళ్లకు నాటుబాంబు కాదు.. లక్ష్మీబాంబు కాదు.. ఆటమ్‌బాంబు పేలబోతోంది. జనం సొమ్మును అక్రమమార్గంలో విదేశాలకు పంపారు. ఎంత పెద్దవాళ్లకైనా చట్టం చుట్టం కాదు. రూ.55 కోట్లు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాయో తేలుస్తాం. తప్పు చేయనివాళ్లు ఉలిక్కిపడాల్సిన అవసరం లేదు" అని వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్లకుపైగా అప్పులున్నా.. సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యానికి 11 నెలలు నిండాయని చెప్పారు.

## 18 నుంచి బీసీ కమిషన్ బహిరంగ విచారణలు

కమిషన్ దృష్టికి వచ్చిన అంశాలపై నివేదిక



02

## జైలుకు వెళ్లడానికి నేను సిద్ధమే

- యోగా చేసి ట్రిమ్ముగా తయారై వస్తా
- నీ ఉడత బెదిరింపులకు భయపడేది లేదు
- ఈ రేసింగ్‌తో హైదరాబాద్ ఇమేజ్ పెంచా
- మెఘా కంపెనీపై కేసు పెట్టే దమ్ముందా
- మీడియా సమావేశంలో కెటిఆర్ హాట్ కామెంట్స్

02





## పలువురు డీఎస్పీల బదిలీ

02

## ఏసీబీకి చిక్కిన డీఈవో

రూ. 50 వేలు లంచం తీసుకుంటు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ మహబూబ్ నగర్ విద్యాధికారి రవీందర్

02



## బెంగళూరు చేరుకున్న హైడ్రా బృందం

- చెరువుల పునరుద్ధరణ తీరుపై అధ్యయనం
- వర్షాకాలంలో వరదల నివారణ చర్యలపైనా స్టడీ

02



## కొడుకు డబ్బులు ఇవ్వడం లేదని తల్లి కిడ్నాప్

- రాజన్న సిరిసిల్లలో అమానవీయ ఘటన
- డబ్బులు విషయంలో మేస్త్రీ తల్లిని తీసుకెళ్లిన కాంట్రాక్టర్
- పోలీసులకు ఫిర్యాదు... కేసు నమోదు

02

